పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

జంగారెడ్డిగూడెం:మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షానికి ఎర్రకాలువ జలాశయం నీరు ఎగదన్ని పంటలు నష్టపోయిన రైతాంగానికి పరిహారమిచ్చి ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని తాడువాయి, మాతన్నగూడెం, గొల్లగూడెం, మంగిశెట్టిగూడెం తదితర గ్రామాల్లో రైతు సంఘం నాయకులు పర్యటించి తుపాను దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. మాతన్నగూడెంలో 150 ఎకరాల్లో ఎర్ర కాలువ జలాశయం నీరు ఎగదన్ని ముంపులో కుళ్లిపోయిన పంటల్లోకి దిగి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తాడువాయి శివారు మాతన్నగూడెంలో ఎర్రకాలువ జలాశయం భూసేకరణలో లేని దాదాపు 150 ఎకరాలు పేద రైతుల పట్టా భూముల్లో సాగుచేసిన పొగాకు, చెరకు, ఆయిల్ పామ్, కోకో, కూరగాయలు తదితర పంటలు జలాశయం నీరు ఎగదన్ని ముంపు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ముంపుకు గురవుతున్నా జలాశయం గేట్లు ఎత్తకపోవడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

అంగన్‌వాడీల గోడు పట్టని ప్రభుత్వం

హామీల అమలులో సిఎం జగన్ విఫలం - నిరవధిక సమ్మె ప్రారంభం - కార్మిక, ప్రజాసంఘాల మద్దతు

ఏలూరులో కలెక్టరేట్ వద్ద సమ్మె చేపట్టిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అంగన్‌వాడీలకు తెలంగాణ రాష్ట్రంలో కన్నా అదనంగా వేతనాలు పెంచుతారని సిఎం జగన్ ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదు. అంతేకాక అంగన్వాడీలకు గ్రాడ్యుటీ అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ దానిని మన రాష్ట్రంలో నేటికీ అమలు చేయలేదు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామన్న హామీ కూడా ప్రభుత్వం నెరవేర్చలేదు. హెల్పర్లకు ప్రమోషన్లు ఇవ్వలేదు. దీనికి తోడు సకాలంలో బడ్జెట్ రాక సెంటర్ల నిర్వహణకు అంగన్వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. వివిధ రకాల యాప్‌ల పేరుతో పని భారం పెరిగింది. కొత్తగా గర్భిణులకు బాలింతలకు ఫేస్ యాప్ తీసుకొచ్చి, ఫోన్లు పని చేయకపోయినా, నెట్ సిగ్నల్ లేకపోయినా యాప్‌లు అమలు చేయాల్సిందేనని అధికారులు వేధింపులకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం పోలీసులతో అణిచివేస్తుంది, అవమానిస్తుంది. దీనికి తోడు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయించకపోవడం, నూతన విద్యావిధానం పేరుతో సెంటర్లను కుదించే ప్రయత్నం చేయడం వంటివి అంగన్‌వాడీలకు గోరుచుట్టుపై రోకలి పోటులా తయారైంది. ఈ ఏడాది సెప్టెంబర్ 25న చలో విజయవాడ నిర్వహించిన ఫలితంగా అక్టోబర్ తొమ్మిదో తేదీన ఐసిడిఎస్ డైరెక్టర్ చర్చలు జరిపినా సమస్యలు పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు మంగళవారం నుంచి సమ్మెకు దిగారు. మండల కార్యాలయాల వద్ద, కలెక్టరేట్ల వద్ద భారీ ధర్నాలు నిర్వహిస్తున్నారు.

ప్రభుత్వం హామీలను నిలబెట్టుకోవాలి
టి.అరుణ, ఏలూరు అర్బన్ ప్రాజెక్టు

అంగన్వాడీల విషయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తుంటే పోలీసులతో అణిచివేస్తున్నారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు తెలంగాణ కంటే అధికంగా వేతనం ఇస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నేటికీ నెరవేర్చలేదు. సెంటర్ల నిర్వహణకు అంగన్‌వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీనికితోడు వివిధ రకాల యాప్‌ల పేరుతో అంగన్‌వాడీలపై భారం పెరిగింది. అధికారుల వేధింపులు పెరిగాయి.

ఎప్పుడూ బిల్లులు ఆలస్యమే
ఎం. నవతి, ఏలూరు ప్రాజెక్ట్

ప్రభుత్వం సకాలంలో బిల్లులు ఇవ్వకపోయినా సొంతపెట్టుబడులు పెట్టి అంగన్వాడీ సెంటర్లు నిర్వహిస్తుంటే వారిని అవమానించేలా ఫుడ్ కమిషనర్, తహశీల్దార్, ఎంపిడిఒ, రాజకీయ నాయకుల విజిట్ పేరుతో ఆహ్వానిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారికి కనీసం మట్టి ఖర్చులు కూడా ఇవ్వడం లేదు. గత్యంతరం లేని పరిస్థితుల్లోనే సమ్మెకు దిగాము. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.ఐదు లక్షలు, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. హెల్పర్లకు ప్రమోషన్లు ఇచ్చి వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. హెల్పర్ల ప్రమోషన్ వయోపరిమితిని 50 సంవత్సరాలకు పెంచాలి. రాజకీయ నేతల జోక్యం అరికట్టాలి.

పలుమార్లు ఆందోళనలు చేసినా పట్టని ప్రభుత్వం
డి.పద్మ, ఏలూరు అర్బన్ ప్రాజెక్ట్

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని ఎన్నోసార్లు ఆందోళనలు నిర్వహించాము. ఎంతోమంది అధికారులకు, నాయకులకు వినతి పత్రాలిచ్చాము. ఇప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదు. ఎంతోమందికి ఉచితంగా ఎన్నో పథకాలు అందిస్తున్న సిఎం అంగన్‌వాడీల విషయంలో సానుకూలంగా స్పందించాలి. ఎఫ్ఆర్ఎస్ యాప్ రద్దు చేయాలి. అన్ని యాప్ లు కలిపి ఒకేయాప్‌గా మార్చాలి. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న సెంటర్ల అద్దెలు, 2017 టిఎ బిల్లులు ఇతర బకాయిలు వెంటనే ఇవ్వాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి.

ఎన్నో సేవలందిస్తున్నా గుర్తింపు లేదు
ఎన్‌వి.లక్ష్మి, ఏలూరు అర్బన్ ప్రాజెక్టు

అంగన్‌వాడీలు 48 సంవత్సరాల నుంచి గర్భిణులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అనేక సేవలందిస్తున్నారు. అయినప్పటికీ కనీసం వారికి ఉద్యోగ భద్రత లేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాల్లేవు. సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. సెంటర్ల బలోపేతానికి నిధులు కేటాయించడం లేదు. నాసిరకం సరుకులు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలి.

మాట్లాడుతున్న గవర్నర్ అబ్దుల్ నజీర్, హాజరైన జనం

కేంద్ర ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి

వికసిత్' భారత్ సంకల్ప యాత్రలో గవర్నర్ అబ్దుల్ నజీర్

ప్రజాశక్తి - దెందులూరు/ఏలూరు టౌన్

భారత ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాల ప్రయోజనాలను అర్హులందరికి అందజేయడంతోపాటు ఆయా పథకాల అమల్లో సంతృప్తిస్థాయిని సాధించడమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర లక్ష్యమని గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం మంగళవారం ఏలూరు జిల్లా దెందులూరు మండలం గాలాయగూడెంలోని శ్రీకృష్ణ కన్వెన్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర్నర్ మాట్లాడుతూ ప్రభుత్వం పౌరుల అవసరాలను గుర్తించాలని, వారికి వారి హక్కులను ఇవ్వాలని, ఇది సహజన్యాయమని, సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హత ఉన్న ఆఖరి లబ్దిదారుడికి కూడా అందించాలన్నదే సంకల్పయాత్ర లక్ష్యమన్నారు. వివిధ పథకాల కింద అర్హులైన ఇప్పటివరకూ ప్రయోజనాలు పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి, సమాచారవ్యాప్తి, పథకాల గురించి ఈ యాత్ర ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. లబ్దిదారులతో వారి వ్యక్తిగత అభిప్రాయాలు, అనుభవాలు భాగస్వామ్యం ద్వారా ఇతరులకు అవగాహన కల్పించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా సంతృప్త ప్రాతిపదికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న కొన్ని అవుట్‌రిచ్ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య సంరక్షణ అందిస్తున్నామన్నారు. పిఎం ఆవాస్ యోజన ద్వారా పేదలకు గృహనిర్మాణం, జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీరు, పిఎం కిసాన్ సమ్మాన్ ద్వారా రైతులకు స్వల్పకాలిక రుణ సదుపాయం, పీఎం పోషణ్ అభియాన్ ద్వారా పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన ద్వారా జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. అలాగే పిఎం ఉజ్వల యోజన కింద నిరుపేద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు, పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా లబ్ధిదారులకు నెలకు ఐదు కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందించడం, పిఎం భారతీయ జన ఔషధ పరియోజన ద్వారా జనరిక్ మందులను తక్కువ ధరకు అందిస్తున్నామని తెలిపారు. పిఎం స్వామిత్వ ద్వారా గ్రామాల సర్వే (గ్రామీణ ప్రాంతాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మ్యాపింగ్) చేస్తున్నామన్నారు. భారత స్వాతంత్ర్య శతాబ్ది పురస్కరించుకుని 2047 వరకూ కొనసాగే రాబోయే 25 సంవత్సరాలను 'అమృత్ కాల్' అని పిలుస్తామని, ఈ సమయంలో తీసుకున్న నిర్ణయాలు, చర్యలు భవిష్యత్ సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని, శాశ్వత ప్రభావాన్ని చూపుతాయన్నారు. 'అమృత్ కాల్' భారతీయుల జీవితాలను మెరుగుపరచడం, గ్రామాలు, నగరాల మధ్య అభివృద్ధిలో అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. మహిళా స్వయం సహాయక బృందాలకు (ఎస్‌హెచ్‌జి) జీవనోపాధి సహాయం కోసం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేలా డ్రోన్లను అందిస్తుందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రోడ్లు, డ్రెయిన్లు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తుందన్నారు. దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక శక్తిగా దేశాన్ని తీర్చిదిద్దిన ప్రధానమంత్రి కృషి అభినందనీయమన్నారు. తొలుత కేంద్ర సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు వికసిత్ భారత్ సంకల్పయాత్ర డిజిటల్ ప్రచార వాహనానికి గవర్నర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్స్‌ను గవర్నర్ పరిశీలించారు. అనంతరం వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రతిజ్ఞ చేయించారు. ప్రధాన మంత్రి మోడీ రికార్డెడ్ వీడియో సందేశాన్ని ఎల్ఇడి స్క్రీన్ ద్వారా అందరూ వీక్షించారు.

ఆయా రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి సత్కారం

రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా కేవలం సాంప్రదాయ జీవన ఎరువులు వినియోగించి మంచి దిగుబడులు సాధిస్తున్న ఆదర్శ రైతు చల్లా సత్యనారాయణగౌడ్(రాయన్నపాలెం) పొదుపు సంఘాల్లో విజయవంతమైన సభ్యురాలిగా ఉన్నత ప్రగతి సాధించిన కొవ్వలికి చెందిన శీలం నాగదుర్గను, స్వచ్ఛ సంకల్పం అమల్లో విశేష కృషిచేస్తున్న గోపన్నపాలెం సర్పంచి కోటి నాగమల్లేశ్వరమ్మను గవర్నరు సత్కరించి మెమోంటోలు అందించారు.

ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు, వీరమల్ల సత్యనారాయణ బుర్రకథ బృందం ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గోపన్నపాలెం వ్యాయామ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన స్కిట్ ప్రకృతిని పరిరక్షించుకోవడంపై అందరినీ ఆలోచింపచేసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గంటా పద్మశ్రీ, దెందులూరు ఎంఎల్‌ఎ కొఠారు అబ్బయ్యచౌదరి, గృహనిర్మాణశాఖ స్పెషల్ సెక్రటరీ మహ్మద్ దివాన్ మైదీన్, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జెసి బి.లావణ్యవేణి, ఎస్‌పి డి.మేరీప్రశాంతి, డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్‌డిఒ ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిపిఒ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, జెడ్‌పి సిఇఒ సుబ్బారావు, డ్వామా పీడీ ఎ.రాము, డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, హౌసింగ్ పీడీ కె.రవికుమార్, ఉద్యానశాఖ అధికారి రామ్మోహన్‌రావు, డిఐఒ శ్యామ్‌సుందర్, డిఎంహెచ్ఒ శర్మిష్ఠ, ఐసిడిఎస్ పీడీ కె.పద్మావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే పతనం తప్పదు

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు పట్టిన గతే పడుతుందని ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం ఏలూరు కలెక్టర్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శిబిరాన్ని షేక్ సాబ్జీ, రవి సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలంగాణ కంటే అదనంగా జీతం ఇస్తామని హామీ ఇచ్చారని, కానీ నాలుగున్నరేళ్ల గడిచినా ఆ హామీ అమలు చేయలేదని విమర్శించారు. పైగా ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్‌ల పేరుతో పనిభారం పెంచారని, అంగన్‌వాడీ సెంటర్ల అద్దెలు, గ్యాస్ బిల్లులు సకాలంలో చెల్లించడం లేదన్నారు. నెల నెలా తరబడి బకాయిలుండటంతో అంగన్‌వాడీ కార్యకర్తలు వచ్చే కొద్ది పాటి జీతాలతో సెంటర్లు ఎలా నడుపుతారని ప్రశ్నించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి తోడు కేంద్ర ప్రభుత్వం కూడా ఇప్పటి వరకూ ఒక్క రూపాయి జీతం పెంచలేదని వారు విమర్శించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేద ప్రజలకు సేవలందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దుర్గాభవానీ, కార్యదర్శి టి.రజిని, సిఐటియు నగర అధ్యక్షులు బి.జగన్నాధరావు, కార్యదర్శి వి.సాయిబాబు పాల్గొన్నారు. సమ్మెకు ఎఐటియుసి జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరావు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవికుమార్, నరసింహారావు మద్దతు తెలిపారు.

నూజివీడులో..

ఎపి రైతు సంఘం మద్దతు

అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఎపి రైతుసంఘం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. స్థానిక అన్నే భవనంలో ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుండా వారు సమ్మెకు వెళ్లేలా ప్రభుత్వ ధోరణి ఉండడం తగదన్నారు. ప్రభుత్వం స్పందించాలని కోరారు.

పెదపాడు: అంగన్వాడీల సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె కొనసాగిస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్(సిఐటియు) మండల అధ్యక్షురాలు తిరుపతమ్మ అన్నారు. ఈ సందర్భంగా సమ్మెలో భాగంగా మండలంలోని విధులు బహిష్కరించి అంగన్‌వాడీలు పెదపాడులో సమ్మె ప్రారంభించారు. ఈ శిబిరానికి తిరుపతమ్మ అధ్యక్షత వహించి మాట్లాడారు. సిఎం జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానం అమలు చేయలేదని, అందుకే అంగన్వాడీలు సమ్మెబాట పట్టారన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెకు రాష్ట్ర ప్రభుత్వానిదే బాధ్యత అని అన్నారు. వారికి కనీస వేతనం రూ.26 వేలు, సుప్రీంకోర్టు తీర్పుకను గుణంగా రూ.ఐదు లక్షల గ్రాడ్యుటీ చెల్లింపు, తెలంగాణ కన్నా అదనపు వేతనాలు చెల్లిస్తానన్న హామీని అమలు చేయకపోవడం వల్ల వారు సమ్మె బాట పట్టారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమ్మెను విరమింపజేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘా లను కలుపుకొని సమ్మెను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమ్మెలో సీతామహాలక్ష్మి, కె.శారద, కుమారి, దేవమణి, నాగలక్ష్మి, జ్యోతి, దుర్గ పాల్గొన్నారు. సమ్మెకు సిఐటియు పెదపాడు మండల కార్యదర్శి రెడ్డి లక్ష్మణరావు మద్దతు తెలిపారు.

చింతలపూడిలో..

చింతలపూడి : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు సిఐటియు, ఎఐటియుసి నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి జి.అంజమ్మ, సిఐటియు నాయకులు పి.మాణిక్యం మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అంగన్‌వాడీలను నమ్మించి మోసగించిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంటే రూ.వెయ్యి అధికవేతనం ఇస్తామని చెప్పిన సిఎం హామీని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు నత్త వెంకటేశ్వర్లు, ఎం.బాలరాజు, ఎఐటియుసి నాయకులు కె.బుచ్చిబాబు, ప్రాజెక్టు అధ్యక్షురాలు సరోజని, కవిత అరుణ, చెన్నకేశ్వరీ, శాంతిశ్రీ, హేమలత పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం:అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సూర్యారావు, గౌరీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల నిరవధిక సమ్మె జి.విమల అధ్యక్షతన నిర్వహించారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. దశలవారీ పోరాటాలతో ప్రభుత్వం స్పందించకపోవడంతో సమ్మె బాటపట్టారని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం, ఐఎఫ్‌టియు నాయకులు కెవి.రమణ, జనసేన చింతలపూడి ఇన్‌ఛార్జి మేక ఈశ్వరయ్య, అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు, ఆర్‌టిసి యునియన్ నాయకులు జిఎస్.నారాయణ, కెఎస్.నారాయణ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు సుబ్బాయమ్మ, ఎస్.విజయ, ఎం.బేబీలక్ష్మి పాల్గొన్నారు.

నూజివీడు రూరల్ : అంగన్‌వాడీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి తక్షణం పరిష్కరించాలని సిఐటియు నూజివీడు అధ్యక్ష, కార్యదర్శులు ఎన్ఆర్.హనుమానులు, జి.రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరాన్ని వారు సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రూ.26 వేలు కనీసవేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటీని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీ వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, బడ్జెట్ పెంచాలని హెల్పర్ల ప్రమోషన్ నిబంధనలు పాటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు ఆదిలక్ష్మి, పద్మజ్యోతి, లక్ష్మీకాంతం, రమాదేవి, విజయ్ కుమారి, కృష్ణకుమారి, గ్లోరీ పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల : అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మెనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు తులసి, హైమావతి, నాగలక్ష్మి పాల్గొన్నారు. విఒఎల సంఘం జిల్లా అధ్యక్షురాలు నాగలక్ష్మి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కర్‌రావు మద్దతు తెలిపారు.

జంగారెడ్డిగూడెంలో..

నేవీ ఆయుధ సామగ్రి డిపో వద్దేవద్దు

గ్రామసభలో స్పష్టం చేసిన ఐదు గ్రామాల గిరిజనులు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి



అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్న గిరిజనులు, నాయకులు

మండలంలోని వంకవారిగూడెం పంచాయతీ పరిధిలో నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుకు సంబంధించి ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సర్పంచి కుంజ పార్వతి అధ్యక్షతన తహశీల్దార్ సుందర్ సింగ్ అధ్వర్యంలో గ్రామసభ మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ గ్రామసభకు పంచాయతీలోని మడకంవారిగూడెం, దాట్లవారిగూడెం, రమణక్కపేట, చీమలవారిగూడెం గ్రామాల నుంచి గిరిజనులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి ఖాజా ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుకు ఆమోదంపై ప్రజాభిప్రాయ సేకరణ కోరగా ఐదు గ్రామాల ప్రజలు పెద్దఎత్తున లేచి పంచాయతీ కార్యదర్శిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మా గ్రామాల్లో ఆయుధ కర్మాగారాలు వంటివి ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఎలా వచ్చిందని, ఎవరిని అడిగి ఇదంతా చేస్తున్నారని పంచాయతీ కార్యదర్శిని నిలదీశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతుండగా గిరిజన సంఘాల నాయకులు, గ్రామస్తులు ఆయన్ను అడ్డుకుని నిలదీశారు. ఎవరిప్రమేయంతో తమ ప్రాంతంలో ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటు చేయాలని చూస్తున్నారని ప్రశ్నించారు. తాము సాగు చేసుకుంటున్న భూములను ఎవరినీ సంప్రదించకుండా ఎలా సర్వేలు చేసి స్వాధీనం చేసుకుంటారని నిలదీశారు. 'మా బతుకులను నాశనం చేయాలని చూస్తే సహించేది లేదు' అంటూ గ్రామస్తులు హెచ్చరించారు. దీంతో తహశీల్దార్ మాట్లాడుతూ తమ అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇస్తే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు. దీంతో గ్రామస్తులు నేవి ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటును గిరిజన ప్రాంతాల్లో కాకుండ మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గ్రామ సభ తీర్మానంలో కూడా తమ ఏజెన్సీ ప్రాంతాల్లో నేవీ ఆయుధ సామగ్రి డిపో ఏర్పాటుకు ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర వ్యతిరేకమని తీర్మానం రాసి సంతకాల సేకరణ చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలని డిమాండ్ చేశారు. దానికి అంగీకరించి తీర్మానం చేసి సంతకాల సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు తెల్లం రామకృష్ణ, మడకం వెంకటేశ్వర్‌రావు, కుంజా రాముడు, కోర్సా వెంకటేశ్వరావు, తెల్లం దుర్గారావు, దావీదు, మడకం శేషగిరిరావు, శ్రీను, ఐదు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

పొగాకు రైతులను ఆదుకోవాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

పొగాకు మొక్కలతో నిరసన తెలుపుతున్న రైతులు, నాయకులు

మిచౌంగ్ తుపాను వల్ల పొగాకు తోటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం రైతు సంఘం జిల్లా కమిటీ బృందం మండలంలోని స్వర్ణవారిగూడెం, పాములవారిగూడెం, ములగలంపల్లి తదితర గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న పొగాకు తోటలను పరిశీలించారు. ఎండిన పొగాకు మొక్కలతో రైతులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ తుపాను వల్ల వేలాది ఎకరాల్లో పొగాకు తోటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. పొగాకు బోర్డు అధికారులు తూతూమంత్రంగా పర్యటనలు చేస్తున్నారే తప్ప రైతులను ఆదుకునే పరిస్థితి లేదని విమర్శించారు. అధికారులు మాటలైతే చెబుతున్నారని, ఆదుకోవడంలేదని విమర్శించారు. తుపాను వల్ల పొగాకు పంట నష్టాలను వెంటనే నమోదు చేసి పెట్టుబడి ఖర్చులకు అనుగుణంగా నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, బాధిత పొగాకు రైతులు సింహాద్రి శ్రీనివాసరావు, బిక్కిన వీరసత్యం, యంత్రప్రగడ సత్యనారాయణ, వీరమల్లు సత్యనారాయణ, బిక్కిన వెంకటేశ్వరరావు, గూడవల్లి నాగేశ్వరరావు, గూడవల్లి రామకృష్ణ పాల్గొన్నారు.

ఎకరాకు రూ.50 వేలు పరిహారమివ్వాలి : టిడిపి

ప్రజాశక్తి - మండవల్లి

మిచౌంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు రైతులు భారీగా నష్టపోయారని, వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం దారుణమని టిడిపి ఉంగుటూరు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు విమర్శించారు. మండలంలోని పెరికేగూడెంలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పొలాలను ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. రైతులను వివరాలు అడిగితెలుసుకున్నారు. వాతావరణ ఆధారిత పంటల బీమాకు సంబంధం లేకుండా నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన ప్రతిరైతుకూ ఎకరాకు రూ.50 వేలు పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు. లేకుంటే రైతుల పక్షాన నిలబడి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, నియోజకవర్గ పరిశీలకులు మెంటే పార్థసారధి, మాజీ ఎంఎల్‌సి కపిల్ విఠల్‌రావు, కొడాలి వినోద్, గుత్తా వెంకటేశ్వరరావు, పళ్లెం ఏడుకొండలు, ముళ్లపూడి సత్తిబాబు, పంతగాని సురేష్, కోనపురెడ్డి కోటేశ్వరావు, వీరభద్ర నరసింహారావు, పల్లి వెంకటేశ్వరరావు, ఎలికే రాంబాబు, వీరాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగం తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి - ఏలూరు

పటిష్టమైన ప్రజాస్వామ్యానికి ఓటరుగా నమోదు కావడంతో పాటు ఓటు హక్కు తప్పనిసరిగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక కోటదిబ్బలో ఉన్న ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఓటరు చైతన్య కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంతో విలువైనదని, రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హత కలిగిన ప్రతిఒక్కరూ వినియోగించుకుని దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. 18 ఏళ్లు నిండిన వారితో పాటు 17 ఏళ్ల వయస్సు కలిగిన వారు కూడా ప్రోగ్రెసివ్ ఓటర్లుగా నమోదు కావొచ్చన్నారు. జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ ఒకటో తేదీ ప్రాతిపదికగా 18 ఏళ్లు నిండగానే ఓటరుగా నమోదు కాబడతారన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడంపై కోటదిబ్బ జూనియర్ కాలేజీ అవరణలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్ర ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే విధానాన్ని స్వయంగా డెమో ద్వారా విద్యార్థులకు వివరించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంలో బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ప్యాట్‌లు ఉంటాయన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరు, ఓటు వేసే విధానం తెలుసుకుని నమ్మకాన్ని పెంపొందించుకోవాలన్నారు. తొలుత ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. మానవహారం చేపట్టారు. అనంతరం కోటదిబ్బ నుంచి పేరయ్య కోనేరు వరకూ ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ సుబ్బారావు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, తహశీల్దార్ బి.సోమశేఖర్, కళాశాల ప్రిన్సిపల్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

6న సిపిడబ్ల్యూఎస్ రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - భీమడోలు

సమగ్ర రక్షిత నీటి పథకం(సిపిడబ్ల్యూఎస్)లో పొరుగు సేవలు అందిస్తున్న సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించేందుకు జనవరి 6వ తేదీన విజయవాడలో నిర్వహించే సదస్సుకు పెద్ద ఎత్తున సిబ్బంది హాజరు కావాలని సదరు పథకం యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు రాయుడు శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు వినుకొండ రాజారావు కోరారు. సదస్సు సన్నాహక చర్యలలో భాగంగా వారు సోమవారం సాయంత్రం భీమడోలు వచ్చారు. అక్కడ సమగ్ర రక్షిత నీటి పథకం కార్యాలయం వద్ద సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకం ద్వారా ప్రజలకు అవసరమైన నీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారిని నియమించుకున్న గుత్తే దారులు వారికి అరకొర జీతాలు చెల్లిస్తూ, వెట్టిచాకిరి చేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై ముఖ్యమంత్రి స్పందించి సదరు సిబ్బందిని ఆప్కాస్ పథకం పరిధిలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.ప్రసాద్ బాబు, సంయుక్త కార్యదర్శి సూర బోయిన మల్లికార్జున్, కోశాధికారి బి.శ్యామ్‌తో పాటు స్థానిక సిబ్బంది పదుల సంఖ్యలో హాజరయ్యారు.

కాలేజీ అభివృద్ధికి సహకారం : పుప్పాల

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తామని ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు అన్నారు. కాలేజీ అభివృద్ధి, ప్రణాళికా సంఘం సభ్యులు, పూర్వ విద్యార్థుల సమావేశం మంగళవారం ప్రిన్సిపల్ విశ్వేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. కాలేజీకి నాక్ గుర్తింపు కోసం త్వరలో అధికారుల కమిటీ రానుంది. నాక్ గ్రేడ్ సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

అడవినెక్కలం పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ సెలవులో వున్న కారణంగా పరిపాలన సౌలభ్యం కొరకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఆగిరిపల్లి ఎంపిడిఒ పి.శంకరరావు తెలిపారు. బి.ప్రసాద్(గ్రేడ్-1) ముఖ్య కార్యస్థానం ఆగిరిపల్లి కాగా అమ్మవారిగూడెం, ఈదర, కొత్త ఈదర, సీతారామపురం, షేక్.మిర్జావలీ(గ్రేడ్-2) ముఖ్య కార్యస్థానం చొప్పరమెట్ల కాగా సగ్గూరు, వడ్లమాను, కృష్ణవరం, కె.సంగమయ్య(గ్రేడ్-3) ముఖ్య కార్యస్థానం నరసింగపాలెం కాగా తోటపల్లి సూరవరం, కొమ్మూరు, చిన్న ఆగిరిపల్లి, కె.నవీన్‌బాబు(గ్రేడ్-3) ముఖ్య కార్యస్థానం ఈదులగూడెం కాగా ఎస్ఎ.పేట, అడవినెక్కలం, కలటూరు, బి.అంజలి(గ్రేడ్-3) ముఖ్య కార్యస్థానం కనసానపల్లి కాగా వట్టిగుడిపాడు, బొద్దనపల్లి, సిహెచ్.పుల్లారావు(గ్రేడ్-4) ముఖ్య కార్యస్థానం నూగండపల్లి కాగా పోతవరప్పాడు, గొల్లగూడెం, పిన్నమరెడ్డిపల్లి గ్రామ పంచాయతీల బాధ్యతలను అప్పగించినట్లుగా తెలిపారు.

తిరు హృదయాలయానికి రూ.10 వేలు సాయం

ప్రజాశక్తి - చింతలపూడి

చింతలపూడి మండలంలోని పొనుకుమాడు గ్రామంలో యేసు తిరుహృదయ ఆలయానికి నియోజకవర్గ టిడిపి యువ నాయకులు సోంగా రోషన్ కుమార్ రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా పొనుకుమాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన కథోలిక యేసు తిరు హృదయ దేవాలయాన్ని దర్శించుకున్నారు. మహిళలు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యులు

వ్యాయామంతో ఆరోగ్యం

ముసునూరు: ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ప్రతిరోజు వ్యాయామం చేసినట్లయితే శారీరక, మానసిక ఆరోగ్యం కలిగి ఉంటారని ఫిజియోథెరపిస్టు జి.ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో భవిత సెంటర్‌లో ప్రధానోపాధ్యాయులు ఎం.అన్నామణి ఆధ్వర్యంలో అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఉపాధ్యాయులు డిఎంవి.లక్ష్మీనారాయణ, జె.నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్‌లు వితరణ

ఏలూరు అర్బన్ : మండలంలోని పోణంగి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేయుచున్న కపిలవాయి పద్మావతి షష్టిపూర్తి మహోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవసరమైన రైటింగ్ ప్యాడ్‌లను, క్రేయాన్స్, పలకలు 233 మందికి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి షేక్ సాబ్జి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సాబ్జి మాట్లాడుతూ ఉపాధ్యాయురాలు పద్మావతి పాఠశాలలోని పిల్లలందరితో స్నేహపూరితంగా ఉంటూ, ఆహ్లాదకర వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్పుతూ మంచి క్రమశిక్షణ అలవాడేటట్లుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. అనంతరం అందరికీ స్వీటు, హాటు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కందుల రాంబాబు, ఉపాధ్యాయులు ముస్తఫాఅలీ, శ్యామలాదేవి, శాంతిశ్రీ లత, అన్నపూర్ణమ్మ, ముకుంద లక్ష్మి, కృష్ణవేణి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.

భూ హక్కు చట్ట సవరణపై నిరసన

జంగారెడ్డిగూడెం : ఆంధ్రప్రదేశ్ లాండ్ టైటిల్ యాక్ట్‌ను నిరసిస్తూ జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నినాదాలు చేస్తూ కోర్టు నుంచి బస్ స్టాండ్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అలాగే బస్ స్టాండ్ దగ్గర డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లాండ్ టైటిల్ యాక్ట్ వల్ల అనేక భూవివాదాలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అందువల్ల ఈ చట్టాన్ని వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎవివి.భువనేశ్వరి, తల్లాడి అశోక్ కుమార్, ప్రతాప్, మేకా ఈశ్వరయ్య పాల్గొన్నారు

17న 'మాల జనబంధువు'

ముదినేపల్లి : మాల జనబంధువుల ఆత్మీయ సమాలోచన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పంతగాని రమేష్ కోరారు. మంగళవారం ముదినేపల్లిలోని బస్టాండ్ నున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, ఈనెల 17న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు భూపతి రవీంద్ర, మండల అధ్యక్షుడు పాగోలు విజయసాగర్ పాల్గొన్నారు.

వైసిపి హయాంలో మహిళలకు రక్షణ లేదు

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు పెరిగాయని, దిశ చట్టం ఏర్పాటు చేసినా ఫలితం లేదని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి అన్నారు. మంగళవారం కొయ్యలగూడెం పార్టీ ప్రెస్ మీట్‌లో ఆమె మాట్లాడుతూ టిడిపి హయాంలో మహిళా కానిస్టేబుల్ వ్యవస్థ ఏర్పాటు చేశామని దాన్ని కూడా నిర్వీర్యం చేశామని తెలిపారు. వైసిపి ఈ నాలుగు సంవత్సరాలలో సాధించింది ఏమిటని ప్రశ్నించారు. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని విమర్శించారు. విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ మనకంటే పెద్దదైన మహారాష్ట్ర ఈ అంశంలో రెండో స్థానంలో ఉండగా, ఎపిలో అక్కడి కంటే ఎక్కువగా ఈ నేరాలు చోటుచేసుకున్నాయన్నారు. రాష్ట్రంలో మహిళలు, బాలలు, వృద్ధులపై నేరాలు విపరీతంగా పెరిగాయన్నారు. జాతీయ నేర గణాంక సంస్థ(ఎన్‌సిఆర్‌బి) సోమవారం విడుదల చేసిన వార్షిక నేర నివేదిక-2022 ఈ వివరాలు వెల్లడించిందన్నారు. ఆ గణాంకాలు విశ్లేషిస్తే మన రాష్ట్రంలోని దారుణ పరిస్థితులు కళ్లకు కడుతున్నాయని తెలిపారు. ఇంతటి ఘనత సాధించిన వైసిపి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఏరకంగా మహిళల ఓటు అడుగుతుందని ప్రశ్నించారు. ఒక్క మహిళల విషయంలోనే కాదు, అన్ని వర్గాల ప్రజలపై అణచివేత నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ప్రజలు ఖచ్చితంగా 2024లో జరిగే ఎన్నికల్లో వైసిపికి గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సావిత్రి, కొత్త రమ, గౌరీ, పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

మిచౌంగ్ తుపాన్‌కు రైతన్న విలవిల..!

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

మిచౌంగ్ తూపాన్ ప్రభావం రైతులపై కోలుకోలేని దెబ్బ కొట్టింది. అప్పడే నాటిన మొక్కజొన్న విత్తులు నీటి పాలు అయ్యాయి. మెట్ట ప్రాంతంలో పండిచే నాటు పొగాకు, బెరాన్ పొగాకు 100ల ఎకరాలు నాశనం అయ్యాయి. వాటితో పాటుగా ఉద్యాన, మిరప పంటలు దెబ్బతిన్నాయి. ప్రజాశక్తి క్షేత్రస్థాయి పరిశీలనలో

రైతుల కన్నీటి గాథలు కదిలించాయి..

మడలంలో తుపాన్ ధాటికి రైతాంగం అతలాకుతలం అయ్యింది. ఎటు చూసినా పంటనష్టపోయిన రైతుల కన్నీటి గాథలే కనిపిస్తున్నాయి. మంగళవారం ప్రజాశక్తి, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో ఇంతవరకు అధికారులెవ్వరు పర్యటనకు వచ్చి పంటనష్టాన్ని పరిశీలించలేదని, తమను పట్టించుకునే నాథుడే లేడని రైతులు వాపోయారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి రాంబాబు మాట్లాడుతూ ఎకరాకు రూ.20 వేలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాలు ఆగి ఐదు రోజులు గడుస్తున్నా నేటికీ కనీసం అధికారులెవ్వరూ రైతులను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇదే విషయంపై అధికారులను సంప్రదించగా పంట నష్టంపై నివేదిక ప్రభుత్వానికి అందజేశామని తెలిపారు.

లక్షల్లో పంట దెబ్బతింది

రైతు సింహాద్రి చిన్న సత్యనారాయణ, రాజవరం

నాకు సొంతంగా రెండు ఎకరాల భూమి వుంది, 2 ఎకరాలు కౌలుకు తీసుకున్నాను. మొత్తం 4 ఎకరాల్లో నాటు పొగాకు పంట పండింస్తున్నాను. తుపాన్ దాటికి లక్షల్లో పంట దెబ్బ తింది.

ప్రభుత్వమే ఆదుకోవాలి

రైతు నిమ్మగడ్డ కిషోర్, కన్నాయగుడెం

7 ఎకరాల మొక్కజొన్న తోట నష్టపోయింది. ప్రభుత్వమే ఆదుకోవాలి. ఇంతవరకూ అధికారులెవ్వరూ పంటనష్టాన్ని పరిశీలించలేదు.. అధికారుల అలసత్వం సరికాదు.

సమ్మె బాటలో అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి : సమ్మెలో అంగన్‌వాడీలు

అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని సిపిఎం ఆగిరిపల్లి మండల కార్యదర్శి చాకిరి శివనాగరాజు డిమాండ్ చేశారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నుంచి అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సత్తు కోటేశ్వరరావు, ఎం.నరేష్, అంగన్‌వాడీ కార్యకర్తలు అనురాధ, కరుణ, అన్నమ్మ పాల్గొన్నారు.

భీమడోలు: భీమడోలు సాయిబాబా గుడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీల శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షురాలు జి.స్వర్ణ కుమారి నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని భీమడోలు, గుండుగొలను, పూళ్ళ సెక్టార్లకు చెందిన అంగన్‌వాడీలు సమ్మెలో పాల్గొన్నారు.

భీమడోలు : సమ్మెలో సిఐటియు, అంగన్‌వాడీలు

బుట్టాయగూడెం : అంగన్‌వాడీలు సిఐటియు, ఐఎఫ్‌టియు, ఎఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.నాగమణి, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు రామ్మోహన్, సిఐటియు నాయకులు కె.పుష్ప, వివిఎస్.కృపామణి, టి.రామలక్ష్మి పాల్గొన్నారు.

నిడమర్రు : సమ్మెలో మాట్లాడుతున్న రమణారావు

ఉంగుటూరు: అంగన్ వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అవలంభిస్తోందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు అన్నారు. జాతీయ రహదారి ఉంగుటూరు వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు.

నిడమర్రు : ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలని అంగన్‌వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో నిడమర్రు సెంటర్‌లో నిరసన సమ్మె చేపట్టారు. నిమ్మల పార్వతి కోన జయమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమ్మెలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నారపల్లి రమణారావు, నాగమణి, సిఐటియు నాయకులు వెలగలేటి మోహన, కమిలి నాని పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: అంగన్‌వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరధిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చుక్కల రాంబాబు ఎంఆర్ఒ ఆఫీస్ వద్ద నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ప్రాజెక్టు నాయకురాలు ఎం.శివరాత్రికుమారి, కడప నాగజ్యోతి, సునీత, కె.జ్యోతి, కె.మాధవి పాల్గొన్నారు.

కలిదిండి : మాట్లాడుతున్న డివిఎన్‌విడి ప్రసాద్

పోలవరం: మండలంలో మెయిన్‌రోడ్ సెంటర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మె కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పిఎల్ఎస్ కుమారి, సిఐటియు జిల్లా కార్యదర్శి పి.భారతి, ప్రాజెక్ట్ లీడర్స్ సత్యవేణి, పద్మావతి పాల్గొన్నారు.

చాట్రాయి: అంగ న్వాడీ వర్కర్లు, హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం చాట్రాయి మండల తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల సమ్మెకు మద్దత్తు పలికి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొమ్మ ఆనంద్ పాల్గొన్నారు.



మండవల్లి : మద్దతు తెల్పుతున్న టిడిపి నేతలు

టి.నరసాపురం : అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కారం కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మండలకేంద్రమైన టి.నరసాపురంలో సిఐటియు ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద టెంట్ వేసి సమ్మె నిర్వహించారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

బుట్టాయగూడెంలో..

జీలుగుమిల్లి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు కేంద్రాలను మూసివేసి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన సమ్మెలో భాగంగా స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కొండల రావు, అప్పారావు, నాయకురాళ్లు నాగమణి పాల్గొన్నారు.

ఉంగుటూరులో..

కలిదిండి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకుంటే కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతే జగన్‌కు పడుతుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్‌విడి ప్రసాద్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, అంగన్‌వాడీ నాయకులు షేక్ అభిదాబేగం, జక్కంశెట్టి మేనక లక్ష్మి, కొప్పినీడి రమాదేవి, సిఐటియు నాయకులు జె.గోపి, చిన్నం శ్రీకాంత్ పాల్గొన్నారు.

పోలవరం : సమ్మెలో అంగన్‌వాడీలు

మండవల్లి : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీలతో వెట్టి చాకిరి చేయిస్తుందని జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సమ్మెబాట పట్టారు. స్థానిక రెవెన్యూ కార్యాలయం ఎదుట టెంట్ వేసి ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి వినోద్, ఏడుకొండలు, సత్తిబాబు పాల్గొన్నారు.

చాట్రాయి : మాట్లాడుతున్న పి.రామకృష్ణ

ముసునూరు : పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మా జీతాలు పెంచాలంటూ మండలంలోని అంగన్‌వాడీ ఉద్యోగులు, హెల్పర్లు మంగళవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో పల్లి రాజకుమారి, విద్యావతి, మేరి సులోచన పాల్గొన్నారు.

జీలుగుమిల్లిలో..

ముదినేపల్లి : అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీలు, హెల్పర్లు 140 మంది పాల్గొన్నారు.

పుట్రేపు రోడ్డు నిర్మాణానికి కృషి : ఎంఎల్ఎ బాలరాజు

ప్రజాశక్తి - టి. నరసాపురం

పుట్రేపు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అతి త్వరలోనే నిర్మాణం చేపట్టనున్నట్లు పోలవరం నియోజకవర్గ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు అన్నారు. మండలంలోని పుట్రేపు, ప్రకాశనగర్, రుద్రకోటరాజుగూడెం, గుండిగూడెం గ్రామాల్లో నిర్వహించిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పుట్రేపు రోడ్డు నిర్మించాలని, కాలనీ స్థలాలు కేటాయించాలని, ప్రకాష్ నగర్‌లో తాగునీటి ట్యాంకు నిర్మించాలని పలు సమస్యలు ప్రజలు ఆయనకు విన్నవించారు.



గడపగడపకూ మన ప్రభుత్వంలో ఎంఎల్ఎ

దీనిపై స్పందించిన ఆయన పుట్రేపు రోడ్డు నిర్మాణానికి రూ.కోటి 40 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. త్వరలోనే నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. తాగునీటి ట్యాంకు నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. ప్రకాష్ నగర్‌లో డ్రెయినేజీ నిర్మాణాలకు రూ.10 లక్షలు మంజూరు చేశామని పనులు చేపడతామన్నారు. రుద్రకోటరాజుగూడెంలో పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జగనన్న ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి మేలు చేస్తున్నాయరన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు, ఎంపిపి పాల్గొన్నారు.

యోగ పోటీలకు హీల్ విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్‌షిప్ పోటీలకు మండల పరిధిలోని తోటపల్లి హీల్ ప్యారడైజ్‌కు చెందిన ఆర్. కవిత (6వతరగతి), వి.కాక్షాయని(4వతరగతి)లు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ బి.సాయిబాబు తెలిపారు. ఈనెల 9 నుంచి 11 వరకు నాగార్జున యూనివర్శిటిలో నిర్వహించిన 4వ రాష్ట్రస్థాయి యోగాసన అర్హత పోటీల్లో ఈ ఇద్దరు బాలికలు సుబ్జుస్ రిథమిక్ ఫెయిర్ సిల్వర్ మెడల్స్ సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు కోనేరు సత్యప్రసాద్, క్యాంపస్ ఛైర్మన్ పిన్నమనేని ధనప్రకాశ్, సిఇఒ కూరపాటి అజయ్‌కుమార్, పిఇటిలు నాగరాజు, ప్రభుదాసులు, ఉపాధ్యాయులు, బాలికలను అభినందించారు.

బాలికలను అభినందిస్తున్న సత్యప్రసాద్

చలో ఢిల్లీ జయప్రదం చేయాలి

ముదినేపల్లి : ఎస్‌సి వర్గీకరణ అడ్డుకునేందుకు ఈనెల 18వ తేదీ జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని మాలలంతా జయప్రదం చేయాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సేవ నాగ జగన్ బాబురావు కోరారు. మంగళవారం ముదినేపల్లిలోని దళిత సంఘాల కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఢిల్లీలోని జంతర్ మంతర్‌లో వర్గీకరణకు వ్యతిరేకంగా ధర్నా చేయుటకు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పండు అశోక్ కుమార్ పిలుపునిచ్చారన్నారు.

శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన

In the Court of the 1st Addl JDl Jr Civil Judge Tanuku
O.S.No.323/22

Between :
UBI (Erstwhile Andhra Bank) Rep by its Sr Manager Relangi Branch ...Plaintiff
And
1. Tholeti Parvathi, W/o Nageswara Rao, D.No.20-4-15, Yedla Bazar, W.No.14, Palakollu (M), W.G.Dist, AP.
2.Vemula Vardhana Rao, S/o Chiranjeevi, Door. No.4-105, Gaggeparru (V), Kontheru (P), Yelamanchili (M), W.G.Dist ...Defendents

పై నంబరు గ్రంథంలో వాది మీ పై బ్యాంక్ లోను రికవరీ నిమిత్తం పై దావా చేసినారని అందులో ప్రతివాదులయిన మీరు అనేక సార్లు శ్రీ కోర్టు వారు మీకు కోర్టు ద్వారాను, తపాల ద్వారాను మీకు పంపించిన దావా సమన్లు మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకోకుండా కాలయాపన చేసిన కారణంగా సదరు శ్రీకోర్టు వారు యిందు మూలముగా సదరు దావా సమన్లను యీ పత్రికా ప్రకటన ద్వారా దావా సమన్లు ఆర్డరు చేసినందున సదరు పై నంబరు గ్రంథంలో **ది.26-12-2023 తేదీన** మీ హాజరు నిమిత్తం వాయిదా అయియున్నదని ఆ రోజున మీరు వ్యక్తిగతముగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గంటలకు** హాజరు కావలెనని, లేనిచో పై నెంబరు గ్రంథంలో మీకు పరోక్షముగా శ్రీకోర్టువారు ఆర్డరు చేయుదురని యిందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : 26-12-2023.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాది తరపు అడ్వకేట్
E.S.V.B. Madhavi
Panel Advocate,
Bhimavaram.

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 201/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Satyanarayana and another

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి సత్యనారాయణ, S/o. సుబ్బారావు, హిందువు, పురుషుడు, డో.నెం. 22-5-8, బిసి ట్యాంకు వీధి, పాలకొల్లు.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధి, హిందువు, పురుషుడు, డో.నెం. 11-4-18, యడ్ల బజార్, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku-534211

ఆశాలకు కనీస వేతనాలివ్వాలి

చాట్రాయి : ఆశావర్కర్స్‌కి కనీస వేతనాలు చెల్లించాలి, పని భారాన్ని తగ్గించాలని, ప్రభుత్వ సెలవులు, రిటైర్మెంట్, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం, సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఆశావర్కర్స్ మండల నాయకురాలు పుల్లమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 14, 15 తేదీల్లో సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని వాల్ పోస్టర్‌ను మంగళవారం పిహెచ్‌సిలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 306/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Kondeti Chandrasekhar and another

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి చంద్రశేఖర్, S/o. వెంకట నారాయణ, హిందువు, పురుషుడు, 51 సం।।లు, డో.నెం. 20-5-8/2, పాలకొల్లు.
2. పీతాని సత్యనారాయణ, S/o. గాంధి, హిందువు, పురుషుడు, 46 సం।।లు, డో.నెం. 21-8-11/ఎ, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku-534211

In the Court of Principal Junior Civil Judge, Tanuku
O.S. No. 303/2020

Between:
Plaintiff: Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru
AND
Defendants:
Pattisapu Radha and another

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. పట్టిసపు రాధ, W/o. వెంకటాచలం, హిందువు, స్త్రీ, 44 సం।।లు, డో.నెం. 10-4, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2. పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, హిందువు, పురుషుడు, 38 సం।।లు, డో.నెం. 19-5-11, బిసి ట్యాంకు వీధి, పాలకొల్లు.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులు అయిన మీకు కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా ఈ ప్రకటన తేదీ నుండి 30 రోజులు లోగ మీరు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై నెంబరు దావాలో మీ తాలూకు ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను, లేనిచో మీ పై పరోక్షంగా చర్యలు తీసుకొనబడునని మీకు తెలియజేయడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku-534211

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
O.S. No.185/2023

Between:-
జల్లిపల్లి సుబ్బలక్ష్మీ ...వాది
మరియు
1)మాగంటి వెంకటలక్ష్మీ 2)జంగలి సత్యవతి
3)మాగంటి రామలక్ష్మీ4)మద్దుల సునీత ...ప్రతివాదులు

To,
1)మాగంటి వెంకటలక్ష్మీ, భర్త:లేటు బాబురావు, వయస్సు:58 సం।।లు, వృత్తి:గృహిణి, నివాసం:ఇంటి నెం.1-01సి, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
2)జంగలి సత్యవతి, భర్త:సురేష్, వయస్సు: 40 సం।।లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం.1-02, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
3)మాగంటి రామలక్ష్మీ, భర్త:సిద్దు, వయస్సు:36 సం।।లు, వృత్తి: గృహిణి, నివాసం:ఇంటి నెం.1-01సి, తాటికాకులగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.
4)మద్దుల సునీత, భర్త:శ్రీనివాస్, వయస్సు: 34 సం।।లు, వృత్తి: గృహిణి, నివాసం: బండివారిగూడెం గ్రామం, జీలుగుమిల్లి మండలం, ప.గో.జిల్లా.

వాది మీపై పైన తెలిపిన దావా దాఖలు చేసియున్నారు. దావాపై మీకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నచో మీరు ది.24-01-2024 తేదీన ఉదయం 10-30 గం।।లకు పైన తెలిపిన కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ ప్లీడర్ గారి ద్వారా గానీ హాజరై అభ్యంతరములు చెప్పుకోగలరు. లేని యెడల మీ పరోక్షములో తీర్మానం చేయబడు తుందని తెలియజేయడమైనది.

// కోర్టువారి అనుమతితో//
వాయిదా తేదీ:24-01-2024
కొత్తగూడెం, 09-12-2023
ఇట్లు
లక్కినేని సత్యనారాయణ,
న్యాయవాది-కొత్తగూడెం.

మహారాజశ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 26/2023, O.S. 184/2015

బిట్వీన్:
గాజుల సూర్య వెంకట సత్య సీతాదేవి
-DHR/వాది
Vs
దొడ్డిగర్ల వెంకటేశ్వరరావు & 5 అదర్స్
-JDR's 1 to 6 /ప్రతివాద్లు 1 to 6

ప్రకటన

పై నెంబరు దావా గ్రంథములో 4వ JDR మరియు 5వ JDR అయిన మరపట్ల జానకి, W/o. ఏసు, 35 సం।।లు, స్త్రీ, డో.నెం. 2-34, హరిజనపేట, కస్పా పెంటపాడు గ్రామం, పెంటపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా మరియు 5వ JDR రేవులగడ్డ అమ్మాజీ, W/o. మాణిక్యాలరావు, 34 సం।।లు, డో.నెం. 4-29, హరిజనపేట, కర్మోట బేతపూడి గ్రామం, నర్సాపురం మండలం, పశ్చిమగోదావరి జిల్లా వారలు పై కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు సబ్‌స్టిట్యూట్ సర్వీసు ద్వారా నోటీసుఏలు అమలు పర్చుగలందులకు పత్రికా ప్రకటన ద్వారా ఆర్డరు వేసినందున ఈ పత్రికా ప్రకటన ద్వారా పైన తెల్పిన 4వ JDR మరియు 5వ JDR లకు నోటీసులు అమలుపర్చుగలందులకు కోరుచూ ది. 03-1-2024వ తేదీకి వాయిదా వేసినారు. గాన పైన తెల్పిన 4వ JDR, 5వ JDR లు **ది. 03-1-2024వ తేదీన** పైన తెల్పిన కోర్టుకు హాజరై స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. అట్లు కాని యెడల మీరు పరోక్షంగా తీర్మానింపబడుదురని యిందుమూలంగా మీకు తెలియపర్చడమైనది.

(కోర్టు వారి ఆర్డరుతో)

S.N.TAJUDDEEN BABA
తాడేపల్లిగూడెం Advocate, Tadepalligudem
ది.12-12-2023 Cell: 9949014216